R.No.M.3152 Estd. 1930.

జమీన్ రైతు

ZAMIN RYOT
NELLORE.

సంపుటం 15 సంచిక 11 | శుక్రవారం 17—3—44 నెల్లూరు. | వెల 0—1—6.

ఆత్మగౌరవము, దేశభక్తిగల జాతీయవాదు లెవ్వరూ కమ్యూనిస్టులతో చేతులు కలుపజాలరు.

"జోషీగారు ప్రస్తుతము అవలంబించు విధానము కాంగ్రెసు సంస్థను మన్నింపరానిదేగాక, దేశమునకు పూర్తిగ అనర్థదాయకము, మాతృగౌరవమును లక్ష్యపెట్టక కేవలము ప్రభుత్వముతో చేతులు కోరింది. తమ పక్షమునకేదో విధముగ బలము చేకూర్చుకొనుట కిది మంచి అదనని భావించిరేమో గాని, ప్రజలు అవసరమైనప్పుడు తగు సమాధానము నొసగుటకు వెనుదీయరనియే నావిశ్వాసము. ఇట్టి స్థితిలో బెజవాడ అఖిలాంధ్ర కిసాన్‌సభ ఆహ్వానములో చెప్పిన కాంగ్రెసువారు కలరని వాసుదేవరావుగారు ప్రకటించుట సాహసము. ఆత్మగౌరవముగల కాంగ్రెసువారి మాత్రమట్లు గావింపజాలరు. అథవా ఎవరైన కాంగ్రెసువాదినని చెప్పకొనుచుండెడివారు తన స్వార్థమునకొరకుగాని, కాంగ్రెసు లక్ష్యమును నిష్ఫలం జేయుటకుగాని, కాంగ్రెసు కార్యక్రమమును ననుసరించు సాహసములేక ఆ సంస్థకు ద్రోహము జేసినవారుగ గాని యుండును. స్వార్థపరుల చర్యలు గమనించదగినవి గావు. వాసుదేవరావుగారు అట్టి కాంగ్రెసువారి పేరులను ప్రకటించినచో చాల సంతసించెదను."

—నెల్లూరు చంద్రమౌళి.

కాంగ్రెసుకు కమ్యూనిష్టు పార్టీకి ఎట్టి సన్నిహితము లేదు.

నేను తనకు వ్రాసిన వుత్తరముపైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు తమ ప్రజాశక్తి పత్రికలో వ్రాసిన పెద్దస్టేటుమెంటును చదివినాను. నేను చర్చలలోకి దిగుటకు తగిన ఆరోగ్యములేదు. కాని అందులోని రెండు విషయములకు జవాబు చెప్ప వలసివచ్చినది.

ఒకటి కాంగ్రెసుకున్నూ, కమ్యూనిష్టు పార్టీకిన్నీ కొంతకాలమునుండి ఎట్టి సంబంధము లేదనిన్నీ. హిందూమహాసభ, ముస్లింలీగు, మితవాదులు, జస్టిసుపార్టీలవలెనే కమ్యూనిష్టుపార్టీకూడ కాంగ్రెసుతో కొన్ని ముఖ్యవిషయములలో భిన్నమైన పద్ధతులలో పనిచేయుచున్నదనిన్నీ నేను చూపినంత మాత్రముచేత తమ కమ్యూనిష్టుపార్టీని తిట్టినానని సుందరయ్యగారు వ్రాయుట హాస్యాస్పదము. మాతో అభిప్రాయభేదముగల వారిని గౌరవించుటయే మాకు అలవాటు. కమ్యూనిస్టులలో కొందరు ఒకప్పుడు కాంగ్రెసుక్రింద పనిచేసినారని సుందరయ్యగారు చూపినారు, అన్నాగారు, సవార్కరుగారు, రామస్వామినాయకరుగారు, శ్రీనివాసశాస్త్రిగారు కూడ ఒకప్పుడు కాంగ్రెసుకుచెంది కాంగ్రెసుకు సేవచేసిన వారే. ఇప్పుడు కాంగ్రెసులోలేరు. అటులనే కమ్యూనిస్టులు కూడాను.

జాతీయవిద్యార్థి యువజన సంఘాలు

శ్రీ సుందరయ్యగారు జాతీయ విద్యార్థి సంఘము యొక్కయు, జాతీయ యువజన సంఘముయొక్కయు నాయకులు, జపానుకు మిత్రులని, విధ్వంసక చర్యలకు ప్రోత్సాహకులని, యీ కారణము చేతనే గవర్నమెంటువారు ఆ సంఘములను నిషేధించినారని వ్రాసియున్నారు. ఇది నిజమే అయినచో ఆ సంఘ నాయకులందు నాకు యెట్టి సానుభూతి యుండనేరదు, విధ్వంసక చర్యలకును, జపానుకును నా రెండు సుందరయ్యగారు ఎక్కువ వ్యతిరేకికారు. జపానుకు తీవ్రముగ వ్యతిరేకముగను చైనాయెడల మిగుల సానుభూతితోను నేను "చైనా జాతీయోద్యమము" అను నాలుగువందల పేజీల గ్రంథము వ్రాసినానని సుందరయ్యగారు ఇతర కమ్యూనిస్టు మిత్రులు ఎరుగుదురు. జపానుకు అనుకూలురగువారు మనరాష్ట్రములో ఎవ్వరునూ లేరు. విధ్వంసకచర్యలు ఆగిపోయినపిమ్మట చాలా కాలమునకే రెండుసంఘములు పుట్టినవి. ఇవి పుట్టిన పిమ్మట మన రాష్ట్రములో విధ్వంసకచర్యలు జరుగనేలేదు. ప్రభుత్వమువారు వీరిలో నెవరైనను సుందరయ్యగారు ఆరోపణచేయుచున్న గొప్ప నేరములు చేసియుండినచో వారిని కఠినముగా శిక్షించియుండెడివారు. అట్టి విచారణమైనను ఎవరిమీదను ప్రభుత్వమువారు జరుపలేదు. తమ నిషేధాజ్ఞలలో ఎట్టి కారణమును ప్రభుత్వమువారు ప్రకటించలేదు. ఈ రెండు సంఘములును అహింసాతత్వపరులును, జపానుకు వ్యతిరేకులును నగు చాలామంది నాయకుల ఆశీస్సులు పొందినవి. వీటిని నిషేధించుట పొరపాటని జాతీయపత్రికలన్నియు వ్రాసినవి. ఎవరైనా వ్యక్తి ఇట్టి చెడుమార్గములో నున్నచో వారిని శిక్షించవలసి నదేగాని సంఘముల నిషేధించుట పొరపాటు. సుందరయ్యగారి ఘోరమైన నేరారోపణ వారి యూహాప్రపంచములోనుండి పుట్టినదనుట స్పష్టమగుచున్నది. నేను వాటిలో దేనిలోనూ సభ్యుడను కాను. వాటి సభలలో దేనిలోనూ పాల్గొనలేదు. సందేశములుకూడ పంపలేదు. నేను పత్రికలో చదివినదానిని బట్టి, మిత్రులవల్ల విన్నదానిని బట్టియు, నేనింతగా వ్రాయుచున్నాను. అవసరమైనచో సుందరయ్యగారికి జవాబు వారే వ్రాయగలరు.

అవిపోటీ సంఘాలు కావు.

అందరికి తెలిసిన బహిరంగ రహస్యమొకటి. ప్రస్తుత దేశపరిస్థితులను పూర్తిగ అవకాశము తీసికొని అతిత్వరితముగ తమ కమ్యూనిస్టు సిద్ధాంతములను యువజనులలోను, విద్యార్థులలోను, రైతులలోను, కార్మికులలోను వ్యాపింపజేయుటకు కమ్యూనిష్టులు తీవ్రముగ ప్రయత్నించుచున్నారు. భారత దేశమునకు కమ్యూనిజం పనికిరాదనియు, నష్టదాయకమనియు, నిరంతర సాంఘిక శ్రేయము మీద గాక, సాంఘిక సామరస్యముమీదను, శాంతిసోదరత్వముల మీదను నిర్మాణము గావింపబడిన "జాతీయతత్వమే" యీదేశమున కవసరమనియు, అత్యధిక సంఖ్యాకులగు ప్రజల అభిప్రాయమైయున్నది.

యువజనులలోను విద్యార్థులలోను రైతులలోను కార్మికులలోను కమ్యూనిజమును అరికట్టి, అట్టి జాతీయతత్వమును వ్యాపింపజేయుటకు ప్రయత్నించుచున్న జాతీయ విద్యార్థిసంఘమును జాతీయ యువజనసంఘమును ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమును తమకు ముఖ్యమైన పోటీదారులని యెంచి కమ్యూనిష్టులు ఆ సంఘములను నానావిధమైన తిట్లతో తిట్టుచున్నారు. ప్రభుత్వంవారు జాతీయ సంఘములమీద పెట్టిన నిషేధమును రద్దుపరచి, ఆ మూడు సంఘములను వ్యాపింపజేయుటకు కమ్యూనిష్టులతోపాటు సమానావకాశములు కలుగజేయుట న్యాయమనియు అవసరమనియు ప్రజాభిప్రాయము ఆయుయున్నది.

శ్రీ సుందరయ్యగారు పంపిన అచ్చు ఇంగ్లీషు స్టేట్‌మెంటు ఉత్తరము ప్రకారము గాక్షరు అచ్చువేయించి పంపెట్టి ఆపదారల కమ్యూనిస్టు నాయకుని చర్యంచి ఆంధ్ర కాంగ్రెసువారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి మాట్లాడుట వలన లాభమేమో నాకు తెలియదు నేను ఆహ్వానమును నిరాకరించుచు జవాబువ్రాసితిని.

— కాశీశ్వరరావు

(శ్రీ కాశీశ్వరరావుగారే సుందరయ్యగారికి జవాబిచ్చినందున 'కోంనార్'గారు పంపిన 'సుందరయ్యగారి పొరపాటగున' ప్రకటించలేదు —జ. రై. సం)

యేనాడో కాంగ్రెసు వాదులైనంత మాత్రాన, యీనాడు కాంగ్రెసు వాదులనజాలం

నేడు వారిచర్యలన్నీ కాంగ్రెసు విరుద్ధాశయముల బలపరచేవే.

రత్నము మీదను నిర్మాణము గావింపబడిన "జాతీయతత్వమే" యీదేశమున కవసరమనియు, అత్యధిక సంఖ్యాకులగు ప్రజల అభిప్రాయమైయున్నది.

ప్రభుత్వముతో వారికి అవ్యాజమైత్రి యేల కుదిరిందో!

బెజవాడలో జరుగనున్న కిసాన్ మహాసభకు కమ్యూనిస్టు నాయకులగు జోషీగారు వచ్చెదరు గావున వారితో సంప్రదింపులకు ఆంధ్ర కాంగ్రెసు ప్రముఖులను కొందరిని రమ్మని ఆహ్వానములు పంపబడినవి. కమ్యూనిస్టు పక్షమువారి సిద్ధాంతములకును కాంగ్రెసు సిద్ధాంతములకును ఉత్తర దక్షిణ ధ్రువముల కెంతదూరమో అంతటిదూరమని చెప్పదగియున్నది. మరియు, కాంగ్రెసు నాయకుల నిర్బంధించి, కాంగ్రెసువాదులను వాగ్బంధనముగావించి, కాంగ్రెసు నామరూపములు లేకుండ చేయవలెనని పట్టుపట్టిన ప్రభుత్వముతో నేడు యీకమ్యూనిస్టు పక్షమువారు పలువిధముల సహకారము చేయుచున్నారు. నిన్న మొన్నటివరకు వీరు విరుద్ధమార్గమున ప్రవర్తించుచున్నారని అన్నివాట్ల గావించి ఒకకంటితో కనిపెట్టుచుండిన ప్రభుత్వమువారికిని, యీ పక్షము వారికిని యిట్టి మైత్రికలుగుటకు యెవరి ఆశయము లెవరు మోదించిరో తెలియకున్నది. ఇట్టి పరిస్థితియందు కాంగ్రెసువారికిని కమ్యూనిస్టు వారికిని సంప్రదింపులు ఎట్లు ఫలప్రదములు గావచ్చును? నిజమునకు భారత దేశమునందున్న రాజకీయ పక్షములన్నియు ఏకభావముకలిగి స్వాతంత్ర్య సంపాదనకై కృషిసల్పుటకంటె, పరోత్కృష్టమైన కార్యము వేరొక్కటిలేదు. కాని, కేవలము పరస్పర విరుద్ధములగు ఆశయములుగల కమ్యూనిస్టు పార్టీవారికిని కాంగ్రెసు వారికిని అన్యోన్యత అసంభవమనియే తోచుచున్నది. అట్టి అన్యోన్యతకై చేయు ప్రయత్నములు వ్యర్థములనియే చెప్పవలసి వచ్చినందుకు వగచుచున్నాను.

— కొండా వెంకటప్పయ్య.

ఇది ఫోటా ఫాసిస్టు ప్రభుత్వమే!

—నవాబ్‌జాదా లియాఖత్ అలీఖాన్.

"మాపై మీకు విశ్వాసంలేదన్నమాట జగద్విదితమే"

—అసెంబ్లీలో సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్.

రైల్వేయి కార్యవర్గం మార్పుల సందర్భంలో 'యీసారి మాక్స్‌వెల్‌పదవి ఏ భారతీయునకైనా లభించవచ్చు'నని ఆశించిన పెద్దలకు ఆశాభంగం కలిగింది. వేవెలు వైస్రాయిగిరీ స్వీకరించేటప్పుడే మిలిటరీ పరిపాలనకు నకిలీ అని నయముగా అంటోకని బయలుదేరింది. మనుష్యులు మారినా మనస్తత్వాలు మారలేదు, అని నిరూపించింది వైస్రాయి కార్యవర్గ నియామకాలు. బ్రిటిష్ రైహాల్లులో పేరుగాంచిన అలివృద్ధి విరోధకుడు కాంగ్రెస్ వ్యతిరేకతకు పన్నిగాంచినవాడు అగు మూడీని మాక్స్‌వెల్ స్థానంలో నియమించారు.

కేంద్ర శాసనసభలో.

ఈ మార్పులు కేంద్ర శాసనసభ్యులలో మహా కోపకారణమై యుండవచ్చు. ఏ శాసన సభ్యునికి నచ్చినా, పనికిరాని నియామకం అని నిరసించుతున్నారు. వైస్రాయి కార్యవర్గ సభ్యుల జీతభత్యాలు డిమాండుకోత సందర్భంగాను, ప్రభుత్వం వ్యయము పరస్తున్న కోట్లకొలది డబ్బులు ఆజమాయిషీ శాసనసభ్యుల కమిటీకి వుండాలని ప్రవేశపెట్టిన కోత సందర్భంగాను ప్రభుత్వముకు రెండు పెద్ద పరాజయాలు సంభవించినాయి. రెండు కోత తీర్మానాలమీద మాట్లాడుతూ సభ్యులు ప్రభుత్వముమీదికి దండెత్తుటమేల లేదారు. ప్రభుత్వ సభ్యుల విమర్శించని సన్నిత సభ్యుడు లేడంటే అతిశయోక్తి లేదు. మహాపోరుగా సాగింది. ప్రభుత్వమును సమర్థించబోయిన వ్యాపారశాఖ సభ్యుడు సర్ ఆర్కాట్ రామస్వామి మొదలియార్‌గారు అభాస్ భయ్యాంగారిచే నీవు ఏ మార్పులేనికి ద్రోహిని అని తిట్టు తిన్నారు.

అంతేనా: వైస్రాయి కార్యవర్గమును గురించి మాట్లాడుతూ భయ్యాంగారిట్లా అన్నారు. "బ్రిటిష్ సామ్రాజ్యవాదము. దరిద్రులైందాలమధ్య సృష్టిగాంచిన దంపుడునవ్వు ప్రేమవలమే యీనాటి వైస్రాయి కార్యవర్గం" అని కసిగావేశారు. "కార్యవర్గసభ్యులు భారతదేశంలో ఏ ఒక్క రాజకీయ పక్షమునకుగాడ ప్రాతినిధ్యం వహించరు (అసలు వారి కుటుంబాలకే వారు ప్రాతినిధ్యం వహించరు అని మరొక సభ్యుడు అందిస్తాడు.) అన్నారు.

మొహాతా దీవాలు

మొహతా మాట్లాడుతూ యీ ప్రభుత్వము (కార్యవర్గం) చేసిన మహాపరాధాలను నిర్ణించాలంటే నాల్గయం చాలదు అంటూ ఇలా అన్నారు.

"ఇది అనాగరికమైన కఠినాత్మకమైన, నిర్దయమైన, ప్రమాదభరితమైన, దురాచారేయు, అన్యాయకరమైన, మనస్సును నొప్పించెడు, అసహ్యమైన, దొంగరికరామతే పెద్దల, హాస్యాస్పదమైన, దుష్టమైన, స్తంభింపజేయు, భయంకరమైన, భ్రాంతమైన, అబద్ధపుట్టే, దుర్బుద్ధి స్థితిలోపలి, నష్టపరిచే ఫాసిస్టుంగను, ఖడ్గమెత్తే గూండిన, హింసాత్మక ప్రభుత్వము."

నామట్టుకు నేను విధ్వంసక చర్యలను నిరసించేవాడనే అయినా, అవి అరికట్టబడగలిగే దగా అంతకగాను యీ ప్రభుత్వం అనుసరించిన చర్యలను సమర్థించలేను. "విధ్వంసక చర్యల నణచుటలో ప్రభుత్వం హద్దుమీరి నట్లు ప్రవర్తించింది. ప్రపంచ న్యాయాభిప్రాయమనే కోర్టుముందు యీప్రభుత్వం తన చర్యను సమర్థించుకోవాలి" అని హెచ్చరించారు.

ముస్లింలీగ్ తరపున మహమ్మద్ యామీన్ ఖాన్‌గారు మాట్లాడుతూ "ప్రజాస్వామ్యం, ధర్మములకు పాలనవల్ల యీ కార్యవర్గ సభ్యులకు దేవాలయ ద్రోహులు లేవన్నారు. నేటి భారత ప్రభుత్వం 'ఫోటా ఫాసిస్టు ప్రభుత్వమే' అని అన్నారు నవాబ్‌జాదా లియాఖత్ అలీఖాన్. కార్యవర్గ సభ్యులపై కోత తీర్మానం 60, 48 ఓట్లతో నెగ్గింది. మొత్తంకోటను సభ్యులందరూ యీప్రభుత్వానికి రోజువేసి, విదేశాలలో ఈ ప్రభుత్వాన్ని భారత

—కొండ కృష్ణ శీలిరో.

విలేఖకులకు సూచన

వ్యాసాలు, వార్తలు ఉత్తరాలు మొదలైనవి కాకితానికి ఒకవైపున మాత్రమే వ్రాయవలెను. కాకితాలను చిన్న ఏమాత్రం అతి కించగూడదు. అట్లా అతికించినయెడల యుక్తమైన మార్పులు చేస్తాము. అట్టివి మేము తీసుకొనక పోవచ్చు. మరియు ఆ ఉత్తరాలు పోస్టులో జాబుతుండగూడదు.

పేర్లు, అడ్రసు లేని విషయాలేమీ ప్రచురింపబడవు. —మేనేజింగ్ ఎడిటర్.

జమీన్ రైతు

17—3—44

పి. సి. జోషి పల్టీ

"పెద్దన్నయ్యలు జైలులో వున్నప్పుడు, చిన్న తమ్ములు ఆదేపనిని అత్యుత్సాహంతో సాగిస్తున్నారు"

"సరోజినీనాయుడుగారి ప్రకటనలు, మేము యిన్నాళ్లనుంచి చేస్తూన్న ప్రచారము చేస్తున్న మా పాలసీతో ఏకీభవించుచున్నాయి అనే విషయం ఆంధ్ర కాంగ్రెసు నాయకులు అర్థం చేసుకోవాలి".

ఇది బెజవాడలో అఖిలభారత కిసాన్ సభ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనల ప్రారంభిస్తూ కామ్రేడ్ పి. సి. జోషి పల్కిన మధుర వాక్యాలు.

సరోజినీనాయుడు ఏమిచెప్పింది? పీరు ఆమె ప్రకటనలతో యెక్కడ ఏకీభవించారు?

శ్రీమతి సరోజినీనాయుడుగారి ప్రకటనల లోని ముఖ్యాంశములు మూడు.

1. ఆగస్టు తీర్మానం ఉపసంహరింపబడ రాదు.
2. చవుకబారు రాజీలు, గౌరవహీనముగ లొంగుబాటు మనకు తగదు.
3. (మొన్నటివరకు ఎదిరించినవారు) కాంగ్రెసు నాయకుల విడుదలకు, పరమ మిత్రులవలె ప్రయత్నించ పనిలేదు. ఆశయ విహారులై నాయకులు బయటకు వచ్చేదానికన్నా, వారు జైళ్లలో వీరస్వర్గ మలంకరించుటే పీరోచితము.

ఇది శ్రీమతి నాయుడుగారి ప్రకటనల సారాంశం. పీటితో పి. సి. జోషి ఏకీభవించు తాడా? గుండెమీద చేయివేసుకొని చెప్పమనండి?

ఆయన చెప్పేది, ఆయన అనుచరులు పైనుంచి క్రిందిదాకా పాడేది ఒకటేపాట. అది—

1. ఆగస్టు తీర్మానం ఉపసంహరింపబడాలి.
2. వెన్వెంటనే (అధికారం హస్తగతం గాకపోయినా) సంయుక్త మంత్రివర్గాలు ఏర్పడాలి.
3. (కార్యాలయము సాధించు పనుల ఏమైనాసరే) నాయకులు విడుదలచేయబడాలి.

ఇవి సరోజినీదేవి ప్రకటనలకు, పీరిచెప్పేలకు పొత్తుయెక్కడ?

అయినా పదిజాలంమిచ్చి, ఇంద్రజాల మహేంద్రజాలం చేయాలని పి. సి. జోషి భ్రమించారు, పెద్దన్నయ్యలు జైళ్లలోవుంటే, చిన్నతమ్ములమని, వారికి వారసులమని తయారయ్యారు? కుటుంబగౌరవం, ఆస్తి ప్రతిష్ట మట్టిపాలు చేయుటకు సమకట్టిన తమ్ములా?

1942 ఆగస్టు 9 తేదీన యిదే పి. సి. జోషి బ్రిటిష్ ప్రజల అర్థించుతూ పల్కిన పల్కులు మాయమైనవా?



షష్టగ్రేడ్ కాలేజీ.

ఈశ్వరానుగ్రహంవల్ల, ఎ. సి. శెట్టి కమిటీ పున్యాన, వేదాంతవారిగారి కృపాకటాక్ష వీక్షణాన, వెంకటగిరి రాజాగారి ధర్మాన, షష్టగ్రేడ్ కాలేజీ యేమో కాంక్షనైంది. ఇక ముందువెళ్లడం తిరిగి మందు చర్చించుకుందాం లేండి.

కస్తూరీదేవి విద్యాలయం

ఈ విద్యాలయానికి పొగతోట ప్రక్కన కాలి కాల రామారావుగారి ఇంటిముందు రెండు యకరాలా చిల్లరభూమి వుంది. దానిలోనుంచి ఒక యెకరా భూమిని శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డి గారికి యిచ్చి దానికి ప్రత్యామ్నాయంగా దర్గామిట్టలో వెంకట్రామయ్యర్ బంగళా అనే ప్రదేశాన్ని అంటే యే 17.73 ల్లు భూమిన్నీ బంగళాయున్నూ శ్రీ కస్తూరీదేవి విద్యాలయ కమిటీవారు తీసికున్నారు. ఆ మార్పు దస్తావేజు 14.3.44 తేదీ రిజిష్టరైంది.

అసలా శ్రీ కస్తూరీదేవి విద్యాలయానికి యిప్పుడు వదరు దర్గామిట్టలో యే 17.73 ల్లు భూమి బంగళాయున్నూ, పొగతోట ప్రక్కన మరొక యెకరా చిల్లర భూమిన్నీ ఉన్నది. యీభూమినీగూడ అమ్మి ఆ మొత్తాన్ని విద్యాలయ పెంపుగా ఉండాలె అను కున్నారు.

తర్వాత: దర్గామిట్ట బంగళాలో మారా కస్తూరిబాయిగారి పేరుతో ఆడపిల్లలకు ఒక హైస్కూలును స్థాపించాలనుకున్నారు. అదీ వద్దియత్నం. కొందరు చూడమంటారు. ఆడపిల్లల సంస్థగాను పట్నానికి కొంతదూరంగా వుండవమే మంచిది. రైలునుండి వచ్చేవారికి పోస్టలుగూడ అక్కడే వుంటుంది. పూర్వాపరాల యుద్ధానంతరం ఒక వాణి కొనుక్కుంటే సద్దాగుడుమీడుగా పిల్లలను ఎక్కించుకొని వస్తుంది మారమడేరి సవాలుపేట చివరలో బెకితే మూలపేట పత్తేకాపేటలకు దూరంగాదా? అక్కడే పత్తేకాపేట సమీపంలో వుంటే సవాపేటవారికిగూడ దూరంకా వచ్చు. ఇక ఊళ్ల మధ్యలో అయితే ఏ లక్ష రూపాయిలో అయితేనేగాని అన్నం స్థలం దొరకదు. ఇప్పుడు యీస్థలం విశాలంగా వున్నందున మరొకమంచికాలంవస్తే యిదే స్త్రీ కళాశాల కావడానికి గూడ అవకాశంవుంటాయి. ఏవరు చూడాలు.

కావున ఊళ్లవాసులేగాక మండలీయులుగూడ జాతి మత వివక్షతలు లేకుండా సహాయపడి దీన్ని ఉపయోగించుకోవాలె. ఆడపిల్లల చదివించుకోవాలె ననే కాంక్ష అంతటా ప్రబలింది. కాని ప్రత్యేకంగా సరియైన ఆడపిల్లల హైస్కూలులేదు. కావున ఫల్టీకో యీకార్యానికి అన్నివిధాలా చేకోడువారోసగా వుండాలె.

ఒక సలహా:—ఈ కార్యానికి దన్నుకంటే మంచివ్యక్తి కావాలె, ఆదర్శప్రాయులైన స్త్రీగాని, పురుషుడుగాని, హెడ్‌మాస్టరుగా దొరకాలె. దిట్టకవి శర్మగారుగాని, మామిడిపూడి వెంకటరంగయ్యగారు గాని శ్రీ వీర్యయందు ఉదారాశయాలున్నవారు ఎవరైనా కొంత అనరోరియం తీసుకుని ఆదర్శవదవి నడిపిస్తే ఆదర్శప్రాయంగా వుండి అచిరకాలంలోనే అభ్యున్నతినందగలదు. యిట్టివారిని ఆర్జించి సంపాదించుకోవలసిన బాధ్యత పబ్లిక్‌నె తైనవుంది. రేబాల పట్టాభిరామిరెడ్డిగారు పేటొప్పుకొని ఆ బంగళాను, స్థలాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు—

"భారతదేశాన్ని తక్షణం స్వతంత్రదేశంగా గుర్తించండి, అలా మీరు గుర్తిస్తూ ప్రకటన చేసిన రోజునే గాంధీజీని ప్రజలకు దూరం (ఐసొలేట్) చేస్తాం" అనికోరాడు.

ఐసొలేట్ చేయబడదగినంతటిమహాపరాధం గాంధీజీ యేమిచేశాడు?

సామ్రాజ్యవాదులు "గాంధీజీని జపాను ఏజంటు" అంటున్నారు?

ఆప్రవాహం సమ్మిన దానివ్యవసాయంగానే యీసాహసాని కీతడు గడంగియుండవచ్చును గదా?

ఇది పెద్దన్నయ్యలపట్లగల భక్తికి నిదర్శనమా?

సరోజినీనాయుడు మాతో ఏకీభవించిందంటూ, యితర కాంగ్రెసు నాయకులను అదిలించ బూనినాడు? పాపం.

శ్రీమతి నాయుడుగారు మెత్తనిదానితోనే మొత్తినందువల్ల దొప్పికట్టలేదుగా దోయి యింకా,

ఇలాసత్యమును మరుగుపరచి పి. సి. జోషి పల్టీలు గొట్టినంతమాత్రమున పీరు నమ్మాహితులయ్యెదరా?

> **కీ॥ శే॥ వేమవరపు రామదాసుపంతులుగారు**
>
> శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారు ఈనెల 16 తేదీ తెల్లవారుజామున 3.30 గంటలకు మద్రాసులోని స్వగృహమందు పరమపదించినని తెల్పుటకు చింతిల్లుచున్నాము.
>
> జమీన్‌రైతులకు, సహకారోద్యమమునకు వారుచేసినసేవ చిరస్మరణీయం.
>
> వారి కుటుంబమునకు మా సానుభూతిని తెల్పుతూ పంతులుగారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ప్రార్థించుచున్నాము.

రేషనింగు

నెల్లూరు రేషనింగు ఏప్రెలు 16 తేదీనుండి ప్రారంభమౌతుంది. మార్చి 14 నుండే దానికి సంబంధిన ఆర్డర్లు అములులోకి వచ్చాయి. ఎన్యూమరేటర్లను నియమించి ఏయే యింటికి ఎంతమంది వుండేది లెక్కతీసుకుని, ఆప్రకారం రేషన్ కార్డులు వ్రాసి బట్వాడా చేసి, 500 కుటుంబాలకు ఒక్కొక్క డిపో (దీలరు) వంతున ఏర్పాటుచేస్తారు. మనిషి 1కి దినానికి అర్ధసేరు, నవటాకు వంతున రేషన్ ఏర్పాటు యిస్తారు. ఇచ్చిగా బాలు. ప్రతిదినంగాని, వారానికి ఒకమాటుగాని కొనుక్కోవచ్చు. ఆయావారంలో ఒకటి రెండురోజులు తాకీ కొనుక్కున్నా వెనకటి ఆ ఒకటిరెండు రోజులకుగూడా కలిపి కొనుక్కోవచ్చు.

నెల్లూరు గ్రామంలోనే భూములుండి పండించుకొన్నవారు మినహాయింపబడతారు. వారివద్ద ఎన్ని ధాన్యమైనా వుంచుకోవచ్చు. వ్యక్తులు నెల్లూర్లో, భూములు మరొకచోట ఉన్నవారు పర్మిటుపొంది ఒక సంవత్సరం మోయడదాన్యాన్ని తెచ్చుకోవచ్చు.

హోటళ్లు 1943 సంలో 6 మాసాల లెక్కలు యివ్వాలె. ఆదామాషా ప్రకారం రేషన్ నిర్ణయిస్తారు. పిల్లమాత్రం 2 వారాలకు చాలా కొనుక్కోవచ్చును.

భిక్షగాళ్ల విషయమైన ఏర్పాటు ఏమీలేదు, వారికి యిల్లువుంటే కొనుక్కోవడానికి రేషన్‌కార్డు యిస్తారు. యిల్లు లేకుండా వీధిల్లోతిరిగే భిక్షగాళ్లకు దేవుడేదిక్కు.

నిర్ణయించిన రేషన్‌బాలును. ఎక్కువకావాలని ఏమాత్రం ఆతురపడవ నక్కరలేదు. లేకుంటానే ఎక్కువమంది వున్నట్లు తప్పుడులెక్క యిస్తే ఇంటివారు, ఎన్యూమరేటరు, చెక్కింగ్ ఆఫీసరు ముగ్గురూ శిక్షార్హులు.

ఈ ఆఫీసు ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తారు. ఇంకా యిల్లు ఎక్కడా దొరకలేదు. వేరేఏర్పాటు చేసేవరకు గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసులోనే (దండాయుధపాణి పంతులుగారి యింటిలో) వుంటుంది.

జిల్లాబోర్డు మీటింగు

నె. జిల్లాబోర్డు మీటింగు ఈనెల 27 తేదీ సోమవారం వైశ్రవిస్టు విధియ ఫుదియల్లో జరుగుతుంది.

అధికార వర్గం

నెల్లూరు సర్కిల్ యిన్‌స్పెక్టరు వాసన్‌గారు 2 మాసాలు శలవు. వీరికిబదులు యం. వి. రామారావుగారిని వేశారు. వాసవారు శలవులోవున్నందున సర్కిల్ బాలుగారికిమీదనే వార్థవుంటుంది వారు వచ్చేదాక శలవునామన్‌గారు పెట్టిన కారణం మాత్రం తెలియకపోయింది. సన్నికిగితే వీరికిబదులు వెంకటగిరి సర్కిల్‌ను వేయమంటాను, ఎందువల్లనంటే అనుభవజ్ఞుడు అందువేసినదెయ్యి కాలర్ది నెల్లూరు యింత లకు తట్టుకోగలరు.

అప్పీ-షప్పీ.

రాజకీయ నాయకుల విడుదల.

వస్నెపల్లి హనుమంతరావు, వేమూరు లక్ష్మయ్య, పూడుచింతి నిత్యానందం, కావలి వా॥ బలదంకివాస్తవ్యులు తిప్పారెడ్డి యిల్లమందారెడ్డి, రామిరెడ్డిగారలు 6 గురున్నూ తంజావూరు జైలునుండి 13 తేదీవిడుదలై మొదట 3 గురు మాత్రం 14 తేదీ నెల్లూరు రంగనిదర్శనానికివచ్చారు. తిప్పారెడ్డి సోదరులిద్దరు శ్రీరంగంలో రంగని దర్శనానికి వెళ్లారు.

కె. యల్. నారాయణరావుగారి పెరోల్ పూర్తి అయింది. కాని—

బెజ్జిపూడి వెంకటనారాయణరెడ్డిగారి పెరోల్ పూర్తికాబోతుంది—

కాశ్మీ నిధి.

ప్రతాప వసూలు	రు 792-0-0
శ్రీ రేబాల పోతరుల	రు 116,
శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు	రు 116,
శ్రీ దొడ్ల వెంకట్రామిరెడ్డిగారు	రు 116,
శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి	,, 116,
శ్రీ శివరామయ్యపంతులు గారు	రు 116,
పొన్నలూరు కోటారెడ్డి, వీరరాఘవరెడ్డిగారలు రు 50 లు, ఇంకా యితర	
మొ॥ కలసి	1076-0-0
మొత్తం	1868-0-0
నాటకం, పర్దంత్యంట్స్‌వఖర్చులు	356-8-3
నిల్వ రు	1511-9-9 లు.

ఆంధ్రబ్యాంకిలో ఫిక్సెడ్ డిపాజిటుగా పెట్టబడినవి. దీనికి ట్రస్టుడీడ్‌వ్రాయుటకు శివరామయ్యగార్ని కోరబడింది. ఎల్లరకు నమస్కారములతో సిద్ధం సుబ్బరామయ్యగారు వ్రాస్తున్నారు.

మా వందనాలుగూడా యిందులో జత పరుస్తున్నాము.

తిక్కన జయంతి

నవ్వారాను తిక్కనజయంతి మహోత్సవము జరుగును తే 23 ది. అధ్యక్షులు: శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు. ఉపన్యాసకుడు: నవ్య సాహిత్య సమితి సభాపతి శ్రీ శివశంకర శాస్త్రిగారు.

పారిశనికి పుత్రోదయం.

పారిశ నామాంతర మనుపూర్వ కోదండరామిరెడ్డిగారికి 12 తేది రాత్రి పుత్రోదయం అయింది. మా హృదయపూర్వక నందనాలు.

వి. ఆర్. కాలేజి దావాగొడవ.

వి. ఆర్. కాలేజీకమిటీపై యి. యల్. నర్సారెడ్డి వేసియుండు దావాలో సదరు నర్సారెడ్డి పాత విద్యార్థుల ప్రతినిధికాదని వంగల్లు కోదండరామిరెడ్డి ప్రభృతులు ఒక పిటీషన్ దాఖలు చేసియుండిరి. ఆ పిటీషన్ 15 తేది కొట్టివేస్తూ నర్సారెడ్డి ఖర్చులు కట్టియివ్వమన్నారు.

అర్బన్‌బ్యాంకి

బ్యాంకి అవకతవకలు యీ యుగంలో దాగునతేట్టులేవు గాన ఎందుకు "సూపర్‌సీడ్" చేయకూడదో కారణం తెలపమని మద్రాసు జాయింటు రిజిస్ట్రారు దగ్గరనుంచి శ్రీముఖం వచ్చిందట.

పెం పేరూరు ప్రభువా! యింకా యీ దెబ్బకు వడవెని పవలంపించేవా? మన చేతులారా బ్యాంకికి హారతిపళ్లెం పట్టవలసినయోగమా? సిగ్గు! సిగ్గు!!

రైతు కూలీ రాజ్యమే మన గమ్యస్థానము



"భారతకిసాన్‌సభ కమ్యూనిస్టు ప్రాబల్యానికిలోనై దేశ ద్రోహకర మార్గమవలంభించుటచే ఆంధ్ర రైతు సంఘం విడిపోయి, రైతుల రాజకీయ వ్యక్తిత్వాన్ని చాటుతూన్నది.

నెల్లూరు పెంచల్రామానాయుడు

భారతరైతు వుద్యమానికి వుట్టిల్లయిన, యీ గుంటూరుజిల్లా రైతు మహాసభకు అధ్యక్ష వహించవలసినదిగా నన్నాదేశించిన మీఅభ్యర్థను తిరస్కరించవలసి వచ్చినందుకు నాకు చాలా విచారముగా వున్నది. యీకార్యభారమును గతంగవలసి వచ్చిన నాసాహసాన్ని మించి సఫలప్రదంగా తరువులకు పేరెల్లరూ నాతో సంపూర్ణసహకారం నడుపుతారని ఆశిస్తున్నాను.

మహాదేవదేశాయి, సత్యమూర్తి, ఆర్. యస్. పండిట్, ఆచార్యసభ మున్నగు నాయకులు; వందలు వేలకొలది రైతు, కూలీ, యువజన, విద్యార్థిపోరులు మన యీస్వాతంత్ర్య పోరాటంలో వీరస్వర్గమలంకరించారు. వారిమరణములతో పంతిల్లు చున్నమనం అనాదిగ భవనంనుంచి విరమాత మరణవార్తను గూడి వినవలసివచ్చుట శోచనీయం. ఇవన్నీ మన శక్తిని పరీక్షించుటకే; అనువులు గోల్పోయిన ఆనాయకుల జీవితాశయమగు సంపూర్ణస్వాతంత్ర్యం సాధించుటద్వారా, వారి ఆత్మలకు శాంతిగిర్చించు భాధ్యత అనుచరులమైన మనపైవుందని జ్ఞప్తిచరస్తూ నా వుపన్యాసం ప్రారంభించెద.

రైతు వుద్యమ పుట్టుక.

20 సంవత్సరాంక్రితం 1923 ప్రాంతంలో, బాపినీడు, కాళేశ్వరరావుగారు మున్నగు జాతీయ నాయకులతోను, జస్టిసుపార్టీ ప్రముఖులలోనూ కలసి ఆచార్యరంగాగారు భారతదేశమంతటికి ప్రవ్యాపంగా రైతువుద్యమాన్ని యీరాష్ట్రంలో ప్రారంభించిరారు. అప్పట్లో తోటకూలి వాండ్రు పార్టీలన్నిటికి బోలైన ఆరైతు సంఘం ముందిరుగువేసి రైతాంగానికి ఏ విధంగా ఉపకరించనందున రంగాగారు ఆ సంఘము నుండి వైదొంగి, 'రైతురక్షణసంఘం' అను విప్లవ భావ సమితిని సృష్టించి, ముందడుగువేసి రైతాంగ రక్షిరు, అప్పుడువొచ్చినభూములుఅహలిగాకుండి, సివిల్ శైక్షను నింపించటం, అవిధంగా రైతాంగ హృదయాన్ని రైతురక్షిణ సంఘంద్వారా విప్లవ పంథాకు త్రిప్పటం.... ఇవన్నీ యాజిల్లాకు; కొనటిల్ మెంటు అను మహమ్మారి నెదుర్కొనుటకై ప్రహ్మాండమైన పోరాటంసాగించి రైతుల మేల్కొల్పిన విషయం కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు విదవరిచితమునే. అవిధంగా మొదటినుంచీ గూడి రైతువుద్యమాన్ని ఒక్కి ఆర్థికమార్గమున్నేగాక, విప్లవ మార్గానగూడి నడిపారు.

భారత కిసాన్ వుద్యమం.

ఆంధ్రరాష్ట్రంలో దినదినాభివృద్ధి తెందుచున్న రైతువుద్యమముకు లోబడుగ యితర రాష్ట్రాలలో గూడ రైతువుద్యమం వుర్భవించింది. యు. పీ. లో మోహనలాల్ గౌతమ, ఆచార్య నరేంద్రదేవుగారలు బీహారులో స్వామి సహజానంద, యదునందనశర్మ ప్రభృతులు, గుజరాత్‌లో ఇందులాల్ యాజ్ఞిక్, ఓరిస్సాలో నబకృష్ణచౌదరి, మాలతీదేవి, బెంగాల్‌లో బంకింముఖర్జి గారలు అయారాష్ట్రములలో రైతువుద్యమ వ్యాప్తికి కృషిచేస్తూవచ్చారు. 1936 లో మొట్టమొదటి సారిగా ఆచార్యరంగా అధ్యక్షతన మద్రాసులో అఖిలభారత రైతు ప్రతినిధుల సమావేశం జరిగింది. తిమ్మట 1938 లో లక్నోలో ప్రథమ అఖిలభారత రైతుమహాసభ స్వామి సహజానంద అధ్యక్షతన జరిగింది. నాటినుండి ప్రతి దినమూ బలంచేకూర్చుకుంటూ, అజేయమైన అఖిల భారత కిసాన్‌వుద్యమం, యిన్నిన్నో అవాంతరాలను దాటి 1940 లో బలాసా కిసాన్‌సభకు చేరింది. ఈబలాసా కిసాన్‌సభ రైతువుద్యమ చరిత్రలో ఒక అపూర్వమైదం.

బలాసా కిసాన్‌సభ.

అప్పటికి యుద్ధం ప్రారంభమై ఆరు మాసాలైంది. జాతీయనాయకత్వం రాజీమార్గాన్వేషణం ధిరిగి స్వాతంత్ర్యపోరాటం సాగించు తలంపును వదలినట్లనిపించింది. రామఘర్ కాంగ్రెసు నాటినుంచే వామపక్షీయులు రాజీవ్యతిరేక పంథా నవలంబిస్తూవచ్చారు. సుభాష్ చంద్రబోసు స్వాతంత్ర్య పోరాటం సాగించుటానని శంఖంపూరించారు. రైతు కూలి అభయాన్ని అంగీకరించేట్లయితేనే, రైతులు కూలీలు, అస్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనగలరు గాని ప్రజాస్వామ్యంపేర ధనికవాదుల ప్రాబల్యా పక్ష, ఫాసిజమును దాచియు స్వాతంత్ర్యానికై, రైతులు త్యాగంచేయ కూలరని గర్జించారు ఆచార్యరంగా. రైతుకూలీ రాజ్యఆశయాన్ని సుభాష్ బోస్ అంగీకరించనందున, ఆయనతో రంగాగారు పతీవిపంపడాంకపోయారు. ఇతర వామపక్షీయులు జాతీయనాయకత్వమును తప్పులు పట్టుటతోనే కాలం వెళ్ళబుచ్చుతూవచ్చారు.

బలాసా కిసాన్‌సభ రైతుల రాజకీయ వ్యక్తిత్వం ప్రకటించింది. రైతు కూలీ రాజ్యముకు సోపానమను జాతీయ పోరాటకంఖం పూరించింది. గయాకిసాన్ మహాసభలోనే మొట్టమొదటిసారిగా "రైతుకూలీరాజ్య ఆశయము" అంగీకరించబడింది.

రైతు మరో రాజ్యం.

రైతుకూలీ రాజ్యస్థాపనే రైతుసంఘ పరమావధిగా కిర్మానించబడుటతో, కిసాన్ సభ్రాష్ట్రీయ నేషనల్ ప్రంటు గ్రూపు (కమ్యూనిస్టులు) సోషలిస్టులమధ్య బహిర్యత భిన్నత కురిరించిగదా యని ఆశించారు. కాని అప్పుడే కమ్యూనిస్టులు తమ నిక్కి జిత్తులను, మాయోపాయములను ప్రారంభించ మొదలు పెట్టారు. రైతుకూలీ రాజ్య నినాదం మొరుగుపూనిన బూర్జువా వినాదమంటూ, మొదలెట్టారు. రైతు వుద్యమంలో చేరియూ, రైతులు రాజకీయ వ్యక్తిత్వ మును ప్రకటించుకోరాదని, కాగితిల నియంత్రత్వమే రైతులకు ముక్తిమార్గమంటూ, రైతువుద్యమముపై రైతాంగ రాజకీయ వ్యక్తిత్వాన్ని అడుగ డొక్కు దొంగదాడిని ప్రారంభించారు, రైతు వుద్యమంలో విభేదాలకు ఇదేనాంది.

యుద్ధం: ధరల కంట్రోలు,

యుద్ధం ప్రారంభమయ్యే అవటంతో వ్యవసాయ సరకులధరలు వ్యతిత్వం కంట్రోలు చేయమను ముంది. ఆంధ్రరైతు సంఘం దక్షిణాదిరత కార్మిక కర్షకసమ్మేళనంవారు ప్రభుత్వచర్యను విరసించారు. యుద్ధం మూలంగా వ్యవసాయ సరకులకు వచ్చే సహజమైన అధికధరను అరికట్టటం తగదని, కార్మికులకు అధిక వేతనాలివ్వాలని హెచ్చరించారు. దేశమంతటా కంట్రోలు వ్యతిరేకదినం జరుపబడింది. ఈకాలంలో కమ్యూనిస్టులు రైతులను ఆర్థికంగా వ్యంగదీయు 'వ్యవసాయ సరకుల ధరలు కంట్రోలు చెయ్యాలి' అను వినారం లేవ దీశారు. బస్తీ దృష్టినుంచి ఎల్లె రైతుల వ్యతిరేకు తమదృష్టిని మరల్చలేకపోయారు. 'రైతులకు అధిక ధరలు, కూలీలకు అధికవేతనములు' అను 2 నినాదాలను జతచరుచుటద్వారా రైతుకూలీ ఐక్యతకు పునాదివేసి ప్రభుత్వ వివిధ చాయిన్ని, కమ్యూనిస్టుల స్వరం రైతాంగ విద్రోహాన్ని బయటపెట్టింది మన ఆంధ్ర రైతుసంఘం. అచిరకాలంలోనే కమ్యూనిస్టులు తమ తప్పిదాన్ని గ్రహించి, మన నినాదమునే బలపరచక తప్పిందిగాదు.

తిరిగి యింతలోనే పరిస్థితులు యేమి మారినవో కాని యీసారు వ్యవసాయ సరకులధర కంట్రోలు చెయ్యాలని మళ్ళా మొదలుపెట్టారు. దీనికిని ఎనాటి కన్నా యీనాటి వ్యవసాయధరలు యింకా పెరుగుట అవసరం, రైతుల నిత్యజీవితావసరములనుబట్టి వస్తువులధరలు నాల్గు ఆయిదురెట్లు పెరిగినాయి. వ్యవసాయ పనిముట్లు, యెరువులు, పశుపోషణకు అవసరమైన ప్రత్తి విత్తులు, వుంవలు, కిరోసిన్ మొదలగు అన్నివస్తువుల ధరలు బదు, ఆరురెట్లు పెరిగిపోయినాయి. ఆ వస్తువులధరల కంట్రోలు నామకరంగా వుంచేసారి, ఆచరణలోలేదు. పంట్రోయిధరకు ఆపి తగినంతగా దొరకటమేలేదు. కావ ఆట్టి వస్తువుల ధరల కంట్రోలు ఆచరణలోపెట్టి తగినంతగ సప్లయి చేయగల్గినవాడే వాటిధరల కనుగుణ్యంగా ధాన్యంధరలు కంట్రోలుచేయుటం సమంజసమగునేగాని పక్షపాతదృష్టితో ధాన్యంధరనే కంట్రోలుచేసి, అది అమలుజరుపుట రైతులను ఆర్థిక కముగా కృంగదీయుటయే యగును. కావు న్నే ధాన్యంధర కంట్రోలును రైతులందరూ ప్రతిఘటిస్తారు. "అహారవిదాలాయి" ఆను మిషతో రైతులను బస్తీకార్మికులకు బలిపశువును రైతాంగం సహించదు.

వ్యవసాయ కూలీలు.

ధాన్యంధరలు పెరిగితే, కూలీలు కూటికి మాయతారు అని ఒక కుంటిసాకు జూపవచ్చు. వ్యవసాయ కూలీలకు యీసాకు అవ్వాయిలేదు. వ్యవసాయకూలీలకు, కూటిని ధాన్యంయేపెట్టి యిస్తున్నారు. యీవిధమైన పద్ధతిచే పార్శ్వహింధాచెరుగుడు, ఈ పద్ధతి నాచరించబడ్డారానే మన గ్రామసీమలు పెంతివ పెంగాల్ కాకుండా కాపాడుకోగలము. ధాన్యంయేపెట్టి కూలి కొలవటంవల్ల ధాన్యంధరల పెరుగుదల వ్యవసాయ కూలీలకుగూడా ఆర్థికంగా లాభమే. వ్యవసాయ కూలీలుగూడా ధాన్యమేపెట్టినే తమ కూలిని తీసుకోవటం నేర్చుకోవాలి, సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సైకికంగాగూడి అభివృద్ధిలోవున్న మన వ్యవసాయబాలీలను, కృంగదీయజాలము. రైతు - కూలీ సామరస్యావశ్యకతను ఆంధ్ర రైతాంగం యేనాడో గుర్తించింది. ఈనారు పట్టెలలో ఎవరి దిబోలు పెట్టించి నరిపలమే దీనికి తార్కాణం. ఎని లేనిరోజులలో కూలీల కాపాడి బాధ్యత మనదే. గ్రామ సామాజయము అంతటికి సరిపోను మిగిలిన ధాన్యమునే పట్టణాలకు అమ్మకానున్నట్లు, రైతులలో సమిష్టిచైతన్యం పెంపొందించు బాధ్యతను తీసుకొంటూ, రైతుకూలీ రాజ్యముకు దారితీయాలి.

బస్తీ కార్మికులు - మిల్లుయజమానులు,

ఇక పోతే బస్తీవాసులు ధాన్యంధరల పెరుగుదల వల్ల నష్టపడతారంటారా? నూటికి 10 మందిగా గల బస్తీవాసులకొరకు, నూటికి 90 మందిగావున్న రైతాంగాన్ని బలిచేయనగునా? అది ధర్మమా? బస్తీలలో పనిచేయుకార్మికులు వచ్చేరాలకు "యుద్ధ అలవెన్సు"లు యిప్పించుటే న్యాయం. యుద్ధంమూలంగా మోహకారుడు, మిల్లుయజమానుడు ఒకటికిపదిరెట్లు లాభాలు గుంజుకున్నారు. ఆలాభంలో క్రామికులకు యుద్ధవరైమల రూపేణా నిష్పైనశ్చితి యివ్వనెంచి. క్రామికులు నిలంగా రైతాంగముతో ఐక్యతను పెంచేట్లయితే, వారు ధాన్యంధరల తగ్గడలకుగాక, ధాన్యంధరల పెరుగుదలకు తోడ్పడతారు.

వ్యక్తి సత్యాగ్రహం.

యుద్ధం ప్రారంభమైన తర్వాత సంవత్సరంగా కాంగ్రెసు రాజీమార్గమవలంబించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల మొండిచెయ్యినే గాంచగల్గింది. యిక మార్గాంతరంలేక యుద్ధంలో తనకు యేవిధమైన సంబంధమూ లేదని కాంగ్రెస్ క్రియాయావరంగా ప్రదర్శింపతలచింది. కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామా విచ్చాయి. కాననవళను కాంగ్రెసు బహిష్కరించింది. వ్యక్తి కానబోల్లంమనోవ్యమం ప్రారంభించింది. కాంగ్రెసు నాయకత్వము క్రమానుగతంగా బోరాటంలో నివలంబించినొన్నందుకు కిసాన్‌సభ్యులు, బోసరిస్టులు హర్షించారు. కాని పోరాటం యింకా విస్తృతమై, ప్రత్యక్షపోరాటంగా మారాలని మాత్రం ఆశించారు. కాని కమ్యూనిస్టులు తరుగు తూన్న పోరాటాన్ని యేవిధంగానూ ఉత్తేజపరచక "జాతీయపోరాట శక్తులను ప్రదర్శించుటకు వివిధ యుద్ధాలకు వ్యతిరేకత్వమును ప్రదర్శించుటద్వారా విప్లవశక్తిని తరిరక్షించుటనే గాంధీజీ వ్యక్తి సత్యాగ్రహోద్యమనోద్యమం ప్రారంభించాడు" అంటూ, ప్రతిమాటనునేడూనెల్చారు. వ్యతిరేకనేకాని ధ్రేమిక మార్గం అను విధ్వంసంతో కాగ్రెసు నియంత్రత్వ ముకు పనిచేయాలంటూ, రైతాంగ విప్లవ శక్తిని గమనించలేదు. సూటికి 90 మందిగావున్న కూలీలు, రైతులు గుర్తింపుగా సూటికి 5 గురుగావున్న, తగు రాజకీయ చైతన్యంగూడి లేని, బస్తీ కార్మికులను అనుసరించాలట. ఇదీ రైతుకూలీ రాజ్యాయంపుల్ల చారిత్రక రైతులపట్ల నిర్వాసం.

రష్యా యుద్ధప్రవేశంతో.

1941 జూన్ 22 తేదీన రష్యాపై హిట్లరీ దండయాత్ర ప్రారంభంతో యుద్ధగమనంలో మార్పు వచ్చింది. ప్రపంచాధిపత్యమగు రష్యా నాశనం గావటమా? రష్యానుబోలిన రైతు-కూలీ రాజ్యాధినతే కృషిచేయు మన రైతుసంఘం రష్యావట్ల ఆసక్తి చూపింది. రష్యా రైతాంగ రక్షణార్థం ప్రారంభించ

రైతుకూలీరాజ్యమే మన గమ్యస్థానము

(1వ పేజీ తరువాయి)

ఉద్యమాల్లో మునిగి ఉన్నా కాకపోయినా కాగానే సి. పి. జోషీ సంగాములు పిలుపు ఇచ్చారు. ఒక పెద్ద ప్రకటనతో, అప్పటి వరకు, రాజకీయంగాను భగ్నపరిస్తూ ఉన్నట్లుగా, ఉద్యమానికి పిలుపునిచ్చారు.

పెడ పోకడ.

ఇంతలో బొంబాయిలో ఆగస్టు తీర్మానం. తత్ఫలితముగా నాయకుల అరెస్టుతో జాతీయపోరాటం ప్రారంభమైంది. దేశమంతా రైతులు, కూలీలు కాంగ్రెసును సహాయపడేవారు. కాని కమ్యూనిస్టుల ప్రాబల్యానికిలోనైన అఖిలభారత కిసాన్‌సభ రైతులకు పురోగమనమార్గం చూపలేకపోయింది. రైతు సంఘ సాంప్రదాయముగు వివాదాంశములపై అందరికీ అంగీకారముగు రాజీపంథా ననుసరించు. ఆనాటి సభలో మెజారిటీ వుందిగదాయని ఇతర బృందాలను, వాటి దృక్పథాలను లక్ష్య పెట్టక, జాతీయ పోరాటమును భంగపరచు కమ్యూనిస్టు పార్టీ పంథాతోనే బయటపడింది కేంద్ర కిసాన్ కౌన్సిల్. దీన్ని దక్షిణ భారత ప్రతినిధులున్నా, రంగాగారు సహించలేకపోయారు. రైతులకు విప్లవ సుభిక్షం చెందించుటద్వారా, రైతుకూలీ రాజ్యమును సాధించుటకు పూనుకొని అఖిలభారత కిసాన్ సభనుండి విడిపడిపోయారు. మన ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘంగూడ ఇదేమార్గం తొక్కింది.

రైతు సేవకులందరూ జాతీయపోరాటంలో నిమగ్నులై వుండటం, మరొకవంక సామాన్య పౌరసత్వ హక్కులుగూడ మృగ్యమవటం; ఆ క్లిష్ట సమయంలో రైతుసంఘపు యెన్నికల కార్యక్రమములు జరపటం సాధ్యంకాదని తలంచటంవల్ల, 1942 నవంబరు 7 తేదీన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గం నిడుబ్రోలులో సమావేశమై, అఖిలభారత కిసాన్ సభనుండి విడిపోతూ, తాత్కాలికంగా రైతు సంఘయెన్నికల కార్యక్రమాన్ని నిలిపివేసి, రంగాగారిని సర్వాధికారిగా నియమిస్తూ ఆ కార్యనిర్వాహకవర్గ బాధ్యతను వహించమని కోరింది.

రైతాంగ వంచకులు.

ఆంధ్రరైతాంగం జాతీయపోరాటంలో నిమగ్నమై, రైతునాయకులు, సేవకులు పలువురు జైళ్లలో మ్రగ్గుతూన్న అదనుచూచుకొని తమపార్టీకి తోకగా గల రైతుసంఘముపేర యీనాడు వారుచేయుచున్న ప్రచారం చూస్తే అది రైతాంగవంచనయేగాక, జాతీయాత్మ విధ్వంసనయేనని కూడా మీకు విదితం గాకపోదు.

జాతీయపోరాటంలో రైతులు పాల్గొనరాదట! అంటే రైతులు ఒక రాజకీయ శక్తిగా పరిణమించరాదన్నమాట. జాతీయ ప్రభుత్వసాధనకు అర్జీలు, విజ్ఞప్తులు, దస్తావేజులు పెట్టుమార్గం అవలంబించవలెనట! ఆగస్టు తీర్మానం ఉపసంహరింపబడాలట. అంటే, రైతులు, కూలీలు రాజ్యాధికారం వహించుటకు, జాతీయగౌరవరక్షణకుగదంగరాదన్నమాట. ధాన్యం ధరలు పెరుగరాదట. ధాన్యం ధరలు కంట్రోలు చెయ్యాలట. ఇవన్నీ రైతులపేర ఆడుచున్నా రైతాంగవంచకులుగారి మాటలేనా?

పునరుద్ధరణావశ్యకత.

ఒకవంక దేశంలో కరువుకాటకాలు విపరీతంగా విలయనృత్యం సల్పుచున్నాయి. వేరొకవంక రైతుల పేరుతో రైతాంగవంచన హెచ్చిపోతూన్నది. రైతుసంఘపేర జాతీయనాయకత్వము అజ్ఞాతవాసం (ఫిరాయింపు) చాలు చేయబడుతూన్నది. ఈ క్రమమున రైతుసేవకులు చూచియున్నచో ఈ జాతీయ వంచనను సహించగలమా?

చాలామంది రైతునాయకులు, సేవకులుమాత్రమేగాక వందలు వేలుగా జాతీయనాయకులు, జాతీయ సేవకులు, స్వాతంత్ర్యారాధకులు యింకా జైళ్లలోనే వున్నారు. మన జాతీయాశయం ఇంకా దూరంలోనే వుంది. ఇవా యీనాడు ప్రత్యక్షంగా రైతాంగ వంచన, పరోక్షంగా జాతీయవంచన ఆడుచున్న ఏ జాతీయవాది, ఏ రైతుసేవకుడు సహించగలడు? రైతుల అభ్యుదయమే జాతీయాభ్యుదయం. కావునే రైతుసంఘాలను తిరిగి పునరుద్ధరించుటద్వారా రైతాంగాభ్యుదయానికి పాటుపడాలని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గం రైతుసేవకులను హెచ్చరించింది. ఈ హెచ్చరిక సక్రమపానంగానే యీనాడు యీసభ జరుగుతూన్నది. జిల్లా, తాలూకాలలో గ్రామగ్రామాలలో తిరిగి సక్రమమైన రైతుసంఘాలు ఏర్పడవలె. రైతాంగరక్షణకు, జాతీయరక్షణకు కృషిసల్పాలని, రైతాంగంపేరుతో కమ్యూనిస్టులుచేసే కృత్రిమ విధానాన్ని అరికట్టాలని ఆశిస్తున్నాను.

బెజవాడసభ మనదికాదు.

అన్నిటికంటే నేడు అతి ముఖ్యమైన విషయంపై మనదృష్టిని మరల్చవలసియున్నది. బెజవాడలో మార్చి 14, 15 తేదీలలో భారత రైతు మహాసభ అను పేరుతో కమ్యూనిస్టులు సభ జరుపుచున్నారు. అది రైతులసభ కాదనిన్నీ, రైతుల పేరుతో కమ్యూనిస్టులు సాగిస్తున్న వేషమనిన్నీ ఆ సభకు రైతాంగమెవ్వరూ పోకూడదనిన్నీ, దాన్ని బహిష్కరించాలి అనిన్నీ, గ్రామ - తాలూకాసభలు పెట్టి దానికి మన నిరసనాన్ని ప్రకటించవలెననిన్నీ, రైతాంగాన్ని ముఖ్యంగా హెచ్చరిస్తున్నాను.

దేశభక్తులకు విజ్ఞప్తి.

ఈ సందర్భంలో జైళ్ళబయటవున్న జాతీయనాయకులకు సోదరదేశభక్తులకు ప్రత్యేకవిజ్ఞప్తిచేయుట అసమంజసం కానేరదు.

సోదర దేశభక్తులారా! మీరంతా జైళ్లలో మగ్గియున్నకాలంలో మీ భారమును కొంతవరకు రైతుసేవకులం నిర్వర్తించాము. యువకులు, విద్యార్థులు పలువురు జాతీయ సందేశమును ప్రచారముచేసిరి. మన జాతీయాశయమగు ఆగస్టు తీర్మానాన్ని బలపరచినవారందరినీ దేశద్రోహులనిరి. జపాన్ ఏజంట్లనిరి, ద్రోహులనిందల పాల్పడిరి. అయినప్పటికీ ఆగస్టుతీర్మానం వల్లగలభక్తి, విశ్వాసాలతో ప్రజాపీడన, స్వాతంత్ర్యాశయ సాధనాలతో జాతీయ గౌరవరక్షణకు జాతీయవిద్రోహులను యెదుర్కొనుటకు మా శక్తికొలది చేశాం; యింకా చేస్తాం. మనలో మనకు యెన్ని అంతర్విభేదాలున్నా, వ్యక్తిద్వేషాలున్నా యీ జాతీయసంక్షోభకాలంలో వాటన్నింటిని విస్మరించుదాం. దక్షమైన దేశానికి వెన్నెముక అయిన రైతుసేవ చేదాం. మనపక్షాల నావరించిన అంతులేనివాదాల నంతరింపజేయుటకు ప్రజాకళ్యాణముకు జాతీయ మార్గావలంబకులమై కృషిచేదాం. ఆహారసంక్షోభాన్ని జాతీయ విద్రోహాన్ని, రైతాంగ వంచనాన్ని యెదుర్కొంటూ మన పవిత్రాశయాన్ని చేరుకుందాం. మనలోమనకుగల వ్యక్తిద్వేషాలను పురస్కరించుకొని ఒకరిపై ఒకరికి చాడీలుచెప్పుతూ, జాతీయాశయసాధకులలో చీలికపెట్టి జైత్రయాత్రలాడు సామ్రాజ్యవాద సూత్రమగు "విభజించి పాలించు" విధానముకు మీరేవిధంగానూ తావీయవలదని, పరోక్షంగానైనా జాతీయ విద్రోహులకు చేయూతనివ్వవలదని కోరుతూ, సర్వదా రైతాంగశ్రేయస్సుకు తద్వారా జాతీయ స్వాతంత్ర్యసాధనకు మీ నాయకత్వాన్ని, మీ సహకారాన్ని అర్థించుచున్నాను.

(ఈ నెల 10 తేదీన యడ్లపల్లిలో జరిగిన గుంటూరు జిల్లా రైతుమహాసభ అధ్యక్షోపన్యాసం లోని భాగాలు)

స్టాలిన్ యెత్తుగడ: కమ్యూనిస్టుల గుండెదడ.

ఇతర దేశాలలో సంభవించే విప్లవస్వభావం గురించి ప్రత్యేకంగా ఆయిదారు వ్యాసాలలో చర్చించుట మంచిదని పలువురు మిత్రులు సూచించారు. కావున ఆ విషయంపై త్వరలో వ్యాసావళి ప్రారంభించెద.

ఇక 1941-44 మధ్యకాలంలో స్టాలిన్ యెత్తుగడ: కమ్యూనిస్టుల గుండెదడ వ్యాసాలు వచ్చేవారం నుండి ప్రకటింపబడును. —కోలనాక్.

గుడివాడతాలూకా రైతుమహాసభ.

తాలూకా రైతుసంఘ కార్యవర్గం గుడివాడలో సమావేశమై మార్చి 20 తేదీన తాలూకా రైతుమహాసభ పెంటపాడులోనే జరుపుటకునిర్ణయించినమీదట బెజవాడలో జరిగిన అఖిలభారత రైతుమహాసభ రైతుల దృక్పథాన్ని రాబట్టగాన రైతుప్రాతినిధ్యం వహించదని తీర్మానించారు. (జ. వి.)

బొంబాయి జాతీయవిద్యార్థుల కృషి.

జాతీయ విద్యార్థులు (బొంబాయి స్టూడెంట్సు యూనియన్) రాజకీయ ఖైదీల సహాయనిధికి 10 వేల రూపాయలు వసూలు చేశారు.

జమీన్ రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్ధ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—0

స్ఫోటకానికి మందువున్నది

' వేరియోలినం '

స్ఫోటకం అనగా మశూచికంవుండేప్రదేశాల్లో యీ మందు ముందుగనే వాడిన స్ఫోటకం రాదు. అథవా వచ్చినప్పటికిని మందును వాడిన వచ్చినస్ఫోటకం తేలిపోతుంది. ఇది ప్రపంచంలో ప్రఖ్యాతి చెందిన లక్షలకొలది ప్రజల ప్రాణాలకాపాడిన నమ్మకమైనమందు. మందు వాడుకునే వివరాలు మందుతోటి వుంచును. 100 మాత్రల సీసా రు 1-4-0. పోస్టేజి యెన్నిసీసాలకైనా 12 అణాలు.

సూరజ్ ఫార్మసీ,

వాషర్‌మెన్‌పేట : : మదరాసు.

నెల్లూరు ఏజంట్లు: జి. యల్. స్వామి & కో., 168 ... నెల్లూరు.

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బాటీలు, ఎంతకాలాన్నుంచిఉన్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషన్ లేకనే త్వరలో నిమ్మళించేయబడును.

డాక్టరు: ధనంజయనాయుడు.

... నెల్లూరు.

★ సకుమ్మాస్

నిరంతమైన

నమ్మకమైన

కమ్మని

కాఫీ

నరసింహం & కో.

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

నవయౌవనము

దాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు పాటి లేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.

మదనమంజరిఫార్మసీ, జైనాబజారు, మదరాసు

నెల్లూరు: అర్జున్‌ఫార్మసీ, ట్రంకురోడ్డు.

...

మంచి మందులు

స్ప్లీ లివర్ : ...

మెలోలోల్ : ...

... అండ్ కో.,

పోష్టుబాక్సు 542 : : మద్రాసు.

కృష్ణా అండ్ కో.,

బుక్ సెల్లర్సు అండ్ స్టేషనర్సు, నెల్లూరు.

○

మందులందు ప్రత్యేకముగ ట్రంకురోడ్డు పార్కు ప్రక్కన మార్చబడినది.

ముఖ్య గమనింపు

ఆనంద సుధ :—బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 టీ.	రు 2 8 0
సుధాకస్తూరివటి :—అజీర్ణము, జ్వరము, మొదలగువ్యాధులకు 50 మాత్రలు	రు 0 8 0
ఆరోగ్యసుధ :—సమస్త మేహ వ్యాధులకు 60 మా.	రు 4 0 0
స్త్రీసుధ :—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా.	రు 3 0 0
భృంగామలక తైలం:— సమస్త శిరోవ్యాధులకు 4 టీ.	1 0 0
మాదీఫల రసాయనము :— సమస్త పైత్యవాధులకు 4 టీ.	1 0 0

దొరకు చోటు

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులజేస్తుంది. మరలా వచ్చుననే భయంలేదు. వారం మందు రు 5-0-0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

గనో - అరిషట్

గనోరియావలన రావుమువారి బాధలకిది సంజీవి వంటిది. అపూర్వమైన దేశీయ మూలికలతోను, వంగం, శిలాజిత్తు, కర్పూరం మొదలగు వస్తువులతో చేయబడినది. అతినమ్మకమైన మందని హామీ యివ్వగలము.

సోల్ ఏజెంటు:

బి. ఎస్. రంజన్ అండ్ కో.,

పో. బా. 1228, మద్రాసు.

శతపుర కృష్ణాభ్రకభస్మం

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, మూత్రపుచురుకు, మంట, శుక్లనష్టము, పొడి దగ్గు, మొదలగు సమస్తమేహవ్యాధులకు శ్రేష్ఠం. అనుపానము, పథ్యము మందుతో పంపబడును.

20 దినములకు 1 తులం రూ. 4-0-0.

...

చరకాశ్రమము

94, అగ్రహారం, : : గుంటూరు.

ఏజంట్లు:—కర్నూలు : నేషనల్ మెడికల్‌హాల్.

ఒంగోలు : యూనియన్ మెడికల్‌స్టోర్సు.

బెజవాడ : ప్రభాత్ మెడికల్‌స్టోర్సు

...

అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

యోగరత్నాకరము

●

ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0

(ఖర్చులు ప్రత్యేకము)

అనువాదము :

పండిత మేడూరు శ్రీనివాసాచార్యులుగారు

ఆరోగ్యభవనం

సంతపేట, : : నెల్లూరు.

★ ★ ★ గ్రామ సీమలు ★ ★ ★

గూడూరు

పందెములు:— గాలిటి స్పోర్ట్సు 12 తేదితో సమాప్తమైనవి. నాలుమూలలనుండీ గూడ వంచె గాండ్లు వచ్చారు. కవవర్తకమైన బలిగుడు కప్పును నూలూరుపేట కొట్టుకపోయింది. పరిగెత్తడంలో వాకాటివారు, రాఘవవారు గెల్చారు. మొతులా గుడంలో గూడూరు సైకుసంఘం గెల్చింది. బహుమానాలు కర్రెద్దుగారు పంచిపెట్టారు.

కస్తూరీదేవి భవనం:— గూడూరు మహిళాసంఘం కట్టించదలచుకొన్న భవనానికి మాతా కస్తూరీ దేవిపేరు పెట్టదలచుకొన్నారు. ఇందుకు ఆనువర్తికి వెనుకభాగంలో 30 అంకణముల జాగా కొంటా అయియున్నది.

అన్నదానం:— శ్రీ కస్తూరీదేవిగారి స. రవార్థం కొల్లా వెంకురెడ్డి మున్నగు యువజనులు పేదలకు అన్నదానం జేశారు. పెద్దన్న మాత్య శ్రీగారి జీవి తన్ని ఉపదేశించిరి. — స్వ. వి.

రైలు ప్లాటుఫారం

బండిలో ప్రయాణీకులు దిగివస్తే మంచినీళ్ళకొస్తావంటారు నీళ్లదాత. దిగి మళ్లీ ఎక్కాలే స్థలం దర్శి జరోతుంది. బ్రాహ్మణా ఇక్కడకే పట్టుకరమ్మంటే ఛీహూ అంటారాయె. ఎట్లా యీ ధర్మసంకటం? స్టేషనుమాస్టరూ! ఎవరైనా శక్తివదుక్కపెట్టి నీళ్ళు పోయించవయ్యా నీకు పుణ్యముంటుంది.

—వెంకటేశ్వర్లు.

కోట గలభా

పౌరోహితులు, రమునాయకులు పరస్పరం పాద ఘాత ప్రయోగాలు చేసుకున్నారట. ఒకరికి పరాభవం జరిగినప్పుడు చెప్పుకుంటే గ్రామపెద్దలు విచారించ లేదని అతనుగూడా అదే పరాభవకాండ జరిపారట, గ్రామ పెత్తనం మెత్తబడితే యిలావుంటుంది.

—ఒకరు.

బాలిరెడ్డిపాళెం

తహశీల్దారు పిలిస్తే రాలేదని కోపంచేసి వెళ్లి పొయ్యారట. రైతులు రాకుండటానికి అవజ్ఞత కారణంగాదు. భరించరాని పేదతనమే కారణం. రైతు వారీ లెక్కాతీయండి. రస్మితన్న దెరుకును మేలి వేయండి. అంతేగాని అసలు పంటలులేక, కస్తు వాకికి దీక్రిలతో మూలిగే జనముదంతా కోపగిస్తే ఎట్లా పంతులూ? ఇప్పటికే యీకొంప రు 5000 లు భరించలవనేది మరువరాదు.—

కస్త్రవసూళ్లు:—ఏ మునసబు కొంచెం వెనకబడ్డా పరవరెడ్డి మక్కకర్ర భయంకరంగా పొడుస్తున్నది. కారణం: వారినందు, వీరినందూ ఏమైనా?

తూపిలి చెర్వు:—అన్నిచెర్వులు మొన్నటి వానకు తెగత్రాగి పుక్కిలిస్తుంటే, మా తూపిలిచెర్వు గారు చిటికెడైనాగూడా కడుపులోబడక ఆక్కిలిస్తున్నది. "ఏరు పెల్లువబోయినా కుక్కకు గతుకునీళ్లే" నన్నట్లుంది మాగతి. —విచారగ్రస్తుడు.

మరుపూరు

కుసుమహరనాథవారి సహాయార్థం గత 27 ది హరిశ్చంద్ర పే శారు. వసూలు రు 84-6-0లు ఖర్చులుపోను ఏకాహానికి మిగలవచ్చు.

నాటకం:—ఒక్కపద్యంగూడా కనికి పోకుండా వున్నందున పీరీలోగాలంమారిరి తెల్లవాళ్లు 'కేక' సరిచింది. అదినం శివరాత్రిగావుంటే బాగుండేది. హరిశ్చంద్రుడు, నక్షత్రకుడుమాత్రం మధ్యమధ్య రెండుమూడు పద్యాలదాకా బాగానే పాడారు. ఉంతే సంగతులు. చిత్తగించవలెను. —ప్రేక్షకుడు.

వెంకటగిరి నాటకం

అనార్కలి:— ఇది నెల్లూరివారిది. 5 తేది నర్తించవల్సి సాగలేదు. 7 తేది సాగింది. ప్రేక్షకులు తగిన ప్రోత్సాహం యివ్వనందున కాలోలు నాటకం నాకంటికేమీ రుచించలేదు. 6 తేది కొందరు పిల్లలు "మానవసేవే మధుసేవ" అని నాట్యంచేసిన వరిందేమో నమ్మలా. —ప్రేక్షకుడు.

నెల్లూరు సూత్రయజ్ఞం

14 తేది స్వర్గీయ కస్తూరీబాయి దినం ఆమోఘంగా జరిగింది. దరిశి గురుస్వామిశెట్టిగారింటి యందు 12 గంటలు అఖండ సూత్రయజ్ఞం జరిగింది. క్రొత్తయినా 100 మంది పాల్గొన్నారు. ఏకీఅంజూలినా 25 రాట్నాలు, వక్రీలు రుమ్మిమిమధుర ధ్వనితో మాతా కస్తూరీబాయి దివ్యచరిత్రను గానంచేస్తున్నవా అన్నట్లుండినది. 15960 గజముల నూలు తయారైనది. ఈకదర పరికాసంఘంవారి ఆధ్వర్యాన నడిచింది. 100 మంది పిల్లలుగూడా ప్రార్థనలో పాల్గొన్నారు. ....ఒ. వి.

సర్వేపల్లి వార్తలు

ఒక విముక్త కృష్ణజన్మస్థాని విదుదలై ఇంటికి పోతూ తప్పత్రాగి అడవిలో కట్టెలు ఏరుకుంటున్న ఆ ద ళ్ళీ ల బలత్కరించాడట. అడ్డమొచ్చిన మగాళ్లకు గూడ కాస్త జేశాడట. ఇట్లాటి దుర్మార్గుల విషయంలో కర్త ఏడీ?

నెల్లూరులో కాకితాలమ్మే ఒకర్ని 'మాదినర్వే పల్లండి. 15 మైళ్లు, ఒక దస్తాయిమ్మం'ని అడిగితే. సర్వేపల్లె వాళ్లకు కోవూర్లో యిస్తారన్నాడు. అంటే సర్వేపల్లి కోవూరు తాలూకా అని అతగాడి భూగోళ శాస్త్రజ్ఞానం. ఓరి బృహన్నలా! అని నవ్వుకున్నాం.

విస్లేజి పోస్టుమాస్టరుకు రు 8-0-0 ల జీతం. అందులోనె లక్కాపురి, దీపం, అగ్గిపెట్టె వగైరా దారుగోలంతా, అప్పయ్య గేటు కీపరుకు రు 47 ల జీతమైతే, ఇంగిలీకం పగియిరాలు చదువున్న ఒక పురానామనిషికి రు 8-0-0 లు ఎంత స్వాదన్యంగా వుందో చూడండి, ఈకదువుదినాల్లోనన్నా కొంచెం ఎక్కించకపోతే ఏలా కాలక్షేపం? ఇదనికంటే 'కనాసీ'మేలు. అతడికి నెల వరుమానం వీరికి సంవత్సరం. కావున ప్రభుత్వం కొత్తకంటితో చూచి యీకష్టదినాల్లోనైనా కనికరించమని మనవి.

కరణం, గ్రామ మునసబుల తగాదాతో గతనెల జీతం యింకా గ్రహించలేదట. వారికేం మహారాజులు. పెట్టితలాన్లగలి ఎట్లా? —పౌరుడు

రాచపాళెయం

తిరుపల్లూరు తా॥ రాచపాళెంలో 6 తేది రాత్రి సభలో మద్యనిషేధ రద్దుకు అసమ్మతి, రైల్వే దార్జీల హెచ్చింపుకు విరసన తెలుపుతూ తీర్మానించిరి. —రామరాజు.

తిమ్మ భూపాలపురం

6 తేది సభలో మద్యనిషేధ చట్టము రద్దుచేసినందుకు నిరసనమున్నూ, రైలుచార్జీల పెంపకానికి అసమ్మతిన్నీ తెలుపుతూ తీర్మానముల గావించిరి.

—సుబ్బారెడ్డి.

ఇందుకూరుపేట

6 తేది జాతీయ గ్రంథాలయ కార్యవర్గ సమావేశము ఇందుపూరు కృష్ణారెడ్డిగారి అధ్వర్యాన జరిగెను. సభ్యులు కొందరు కొన్ని పుస్తకముల దయ చేసిరి. గత రెండ్లెళ్ల ఆదాయం రు 7½ లు. దాతలకు వందనాలు. —కృష్ణమూర్తి.

పొదిలి సభ

15 తేది అనుకున్న సభ కారణాంతరముంచే ఆగిపోయింది. కాని త్వరలోనే జరుగగలదు. పారెస్టు లబ్బ సిరసన, చెర్వులు వగైరా సీటివసతుల రిపేరు (కొత్తచట్టప్రకారం) మున్నగు విషయాల గూర్చి అవసరంగా ఆలోచించవలసియున్నది.

పశువుల సంత

పశువుల సంతలో సత్యాగ్రహి ఆలవల నరసింహంగారి ఎద్దుకు రు 10 ల బహుమతి వచ్చింది. అదచ్చుకు పోతే వారిఇంటు యిస్తానన్నారట. అతను నమ్మతించకుంటే "ఓరి మూఢుడా" అన్నాడట. అధికారి. ఈసంత పెండుకు రు 8 లు చందా యిచ్చారు గూడ యీ నిరికరించారు. ఈమూర్ఖత్వం ఎవరి కాపాడిస్తారో చదువరులు?

మొదటిపేజీ కొరవ

మదరాసు ప్యయానికి తూర్పార

రెండోరోజున ప్రభుత్వ మదరాసు వ్యయముం పరిశీలన కమిటీ నియమించవలెనంటూ యామీనా ఖానాగారు ప్రవేశపెట్టిన కోత తీర్మానం 55: 48 ఓట్లతోనూ, మూడోరోజున రేశరహిత పట్టంపేర జరుగు అత్యాచారాలకు నిరసనగా లక్ష్మీకాంత మైత్రాగారి కోతతీర్మానం 58: 44 వోట్లతోనూ నెగ్గి వరుసగా మూడు పరాజయాలు ప్రభుత్వముకు ప్రాప్తించాయి.

చర్చల సందర్భంగా "స్వాతంత్ర్యానికి మెజారిటీ లేనిమాట జగద్విదితమే" అని రెయుల్మెన్ అంగీకరించారు. ఆయితే మరోదేశంలో తిదమాత్రం స్వాతంత్ర్యంలో వుంటారా? అని సభ్యులు నవాలువిసిరారు. రాముదర్శా గుప్తాగారు యుద్ధకాండ్ల రకీరు లడిగిన అరిజల్ ప్రజల పీపులపైకి బందరు ఎక్కునను వర్తించారు. మాక్స్వెల్ "నేను ఇండియాను క్విట్ చేయబోతున్నా" అన్నారు. అంటే 'క్విట్ ఇండియా' విధానం ద్రోహకరము కాదన్నమాటే అని ఒక సభ్యుడు ఎకోక్తిగా విసిరారు.

ఉత్తమవస్త్రాలకు నిలయము

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు : : నెల్లూరు

నెల్లూరు టౌనుకల్లో

230, అంకణాల స్థలం అమ్మకం

సంతాయుధపురంలో, గ్రెయిన్ వర్కింగ్ ఆఫీసుకు పడమరగా— ఎంటైర్ హోటలు — మొగళ్లపల్లివారి సత్రానికి మధ్యగా — రోడ్డుకు పడమర 230, అంకణాల కాలీ స్థలం విక్రయించబడును.

వివరాలకు—

పునుగు వెంకటసుబ్బారావు,

పంట - చంటిగుంట,

జనకపల్లె పోస్టు, నెల్లూరు.

స్వర్గీయ

ఏనుగ రాఘురెడ్డిగారు

గత 28 తేది మద్రాసులో పరమపదించిన శీలసంపన్నులు.



దివాన్ బహదూరు ... మాజీ ... మంత్రి ... (ప్రత్యేక) ... ప్రజానాయకులు.

సీ॥ వెలయు యాపిత్రీపి విద్యార్థిగా, గ్రంథ
నాయిమ్ముగోలిన రీతిదీడి
అధికారి కోపించునని వెనుదీయక
తనకు దోచిన త్రోవ, జన్మప్రతము
తన యభ్యుదయ భంగమునకు హేతువైన
నిశ్చయించినపని నెరపు నిష్ఠ
నాటివారల మాట పాటించు ప్రతిభయు
ధార్మికమైన యౌదార్యబుద్ధి

గీ॥ కనర, పండిన భ్రాతృవాత్సల్యజలధి,
జన్మనంతగు బ్రహ్మచర్యంబు నెరపు,
బొడ్డవా, దేష్ట రాఘవరెడ్డి యతడు
కీర్తిసీయుడు సీటి దకిల్ల యందు.

—సరసకవి మోచర్ల రామకృష్ణయ్యగారు.

ప్రభాత ప్రెస్‌వారి మనవి:- మా ప్రెస్‌లో హెడ్ మ్యానేజరుగా పనిచేస్తుండిన చల్లప్ప (ఎం. సి. పిళ్లె) ను సలిపివేశాము. మాకుగా ఇక అతనితో ఏ లావాదేవి చేయరాదని మా పోషకుల ప్రార్థిస్తున్నాం. —ఎం. కో. రెడ్డి. అధిపతి.

ముఖ్యవార్తలు * * *

నాకిప్పుడే తెలిసినది. నా తండ్రి చర్చిల్ కన్సర్వేటివ్ మనిషి అయినందువల్ల నా మనసుకు ఎంతో అభిమానమున్నా, బయటపడలేక పోతున్నాను' అంటూ కామన్సు పెట్టుకొన్నవల్లనే నాను దూరంగా చూపుతున్నది చర్చిల్ పెద్దకుమార్తె!

* * *

మన రాజధానిలోని 40 మంది కిటిస్టుల కేసులు పునర్విమర్శించి, వారిని విడుదల చేశారు. త్వరలో ఇంకా కొందరినిగూడ విడుదల చేస్తారట.

* * *

అసలే అంతంత మాత్రంగావుంటున్న స్థానిక స్వపరిపాలనను మరింత నష్టంపాలుచేయు అమెండమెంటు పట్ల ఏకగ్రీవంగా అసమ్మతిని ప్రకటించింది కాకినాడమ్యునిసిపాలిటీ. అధ్యక్ష వుపాధ్యక్షులు రాజీనామా లిచ్చేశారుగూడ.

నూతన సవరణప్రకారం 'అధ్యక్ష బాధ్యతలను కలెక్టరు తనకిష్టంవచ్చినవారి చేతులలో పెట్టవచ్చు.'

* * *

మధ్య ఆస్సాంలోని 'సిల్చార్' అను పట్టణంపై 12 తేదిన జపాను విమానాలుదాడి చేశాయి. నష్టం స్వల్పం.

* * *

జాతిప్రాముఖ్యత ఏర్పడాలంటే, స్వైనా కమ్యూనిస్టు రాష్ట్రాలు, తమఆధీనంలోని సైన్యాలను కేంద్రసైన్యాలలో కలిపివేయాలని. కేంద్ర ప్రభుత్వ ఆవశ్యకతను గుర్తించాలని నాయుడ్ చేంగ్ వార్షిక సమావేశంలో సలాహా అన్నారు.

* * *

'హితవాద' (నాగపూర్) పత్రికా కార్యాలయం సోదాచేసి, జబల్పూరు రాజకీయ ఖైదీల విషయమై ప్రచురింపబడిన వార్త తాలూకు వ్రాతప్రతిని తీసుకొనివెళ్లారు. సంపాదకుని, సహాయ సంపాదకుని అరెస్టుచేసి జామీనుమీదవిడుదల చేశారు.

* * *

గాంధీజీకి పైప్రాయి. స్త్రీసిద్ధ క్రిప్సులు తమ నానుభూతిని తెలిపారు.

* * *

వందేమాతరం అల్లుడు.

తాను కోరిన వనితనిచ్చి పెండ్లిచేయక, మరొక సంబంధం మాట్లాడి ముహూర్తం నిశ్చయించిన తల్లిదండ్రులను లొంగదీయు తలంపుతో, హైదరాబాద్ ప్రాంతంలో ఒక యువకుడు వింత సత్యాగ్రహ పద్ధతి నవలంబించాడు. ఉదయానే యిల్లెక్కి కూచొని నేను కోరిన పిల్లనిచ్చి పెండ్లిచేస్తేనే దిగుతా లేకుంటే క్రిందకు దూకుతా అని భీష్మించి విజయం సాధించాడు.

* * *

చక్కెర చీట్లు యెంతసేపటికి యివ్వక, వచ్చిన జనాన్ని నిలబెట్టుతూవున్నందున కోపావేశులై, ఆ ప్రకారే చీట్లిచ్చే ఆ మునసబుగారిని గ్రామచావిడిలోనే వుంచి, బయట తాళంవేసి నిర్బంధించారు. ఇది మలబారులోని వరనాని గ్రామంలో జరిగింది.

* * *

కోడిపుంజుకోసం ఏలూరు తాలూకా కొత్తూరులో పెద్ద కొట్లాట జరిగింది, యిద్దరు మరణించారు. పలువురకు బలమైన గాయములు తగిలాయి, ఈ సందర్భములో ఏడుగురను అరెస్టు చేశారు.

* * *

లెనానుండి కరాచీకి 39 గం. 42 నిముషాల 'ఏకదం' విమానప్రయాణం మాత్రమే!

* * *

275 వేల టన్నుల జపాను నౌకలు ఈ ఒక సంవత్సరంలో ముంచివేయబడ్డాయట.

* * *

బ్రిటన్‌లో వున్న ప్రభుత్వం, కొద్ది తేడాతో ఫాసిస్టు ప్రభుత్వమే' అంటూ పార్లమెంటు ప్రభుత్వం సభలో ఒకసభ్యుడు ప్రభుత్వ అన్నారు.

* * *

మాక్స్వెల్ వుద్యోగకాలం 6 తేదీతో అంతమౌతుంది. ఆయనస్థానే మూడీని నియమించారు. ఈయన వుద్యోగంలో ప్రవేశించేవరకు సర్. జాన్ తార్న్‌హోంమెంబరు పదవి నిర్వహిస్తారు. రామస్వామి మొదలియార్, అర్జి సభ్యుల వుద్యోగకాలాలు పొడిగింపబడ్డాయి.

* * *

'క్రిప్సు రాయబారం' ఖరీదు రు 39,524-8-6 లట! అంటే దానికింత ఖర్చయిందన్న మాటలేంటి!

* * *

20 సంవత్సరాల రోడ్ల అభివృద్ధి నిమిత్తం 450 కోట్ల రూపాయల రోడ్డు అభివృద్ధి స్కీమును తర్జనభర్జన చేస్తున్నారు.

* * *

ఇండియాకు అరువు - కిరాయిల క్రింద 114 లక్షల పౌనుల (1710 లక్షల రూ.) విలువగల సరుకు వచ్చిందట.

* * *

బడికి పిన్నగావెళ్లి, యింటికి యిల్లాలుగావచ్చింది కాంగ్లో సంస్థానంలోని ఒక విద్యార్థిని.

19 సంవత్సరాల వయసుగల ఆమె, మామూలు ప్రకారం బడికివెళ్లి హిందూధర్మ శాస్త్రోక్తంగా వుపాధ్యాయుని పెండ్లాడింది: ఆయనకు ఒక భార్య యిద్దరు పిల్లలు వున్నసంగతి తెలిసిగూడ. ఇది తెలిసిన తల్లి దండ్రులు కుమార్తెను అదుపులో వుంచితే, మేజిస్ట్రేటు సహాయంతో కొత్త భార్యను పొందారు ఆ పంతులు!

* * *

గూడూరుకు శ్రీ గొంది రామమూర్తిగారి రాక.

మైకాసంఘ వార్షిక సందర్భంలో.

గూడూరులో మద్రాసు మైకాసంఘ వార్షికోత్సవం శ్రీ గొంది రామమూర్తిగారి అధ్యక్షతన 14 వ తేదీ సమావేశమైనది. కలెక్టరు మైకాశాఖోద్యోగులు, సబ్‌కలెక్టరు, మున్నగు ఉద్యోగగణమున్నూ, దువ్వూరు నారాయణరెడ్డి, జయరాంరెడ్డి గారలున్నప్పు తక్కిన మైకా వ్యాపారులున్నూ విచ్చేసిరి.

స్వాగతాధ్యక్షులు బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభ ప్రారంభంలో మైకా వ్యాపారానికున్న ప్రస్తుత సాధకబాధకాలను తెలిపి, మైకా శాఖాధిపతులైన శ్రీ రామమూర్తిగారి చేతిక్రింద ప్రస్తుత మున్న చిక్కులు విడిపోగలవనిరి.

సంఘ కార్యదర్శి పొన్నలూరు కోటారెడ్డిగారు మెమోరాండమును చదివి సమర్పించిరి. అందులో మైకావ్యాపారం ప్రస్తుతంస్తంభించుటకుగల కారణాలు మున్నగునవి విపులంగా నివేదించిరి.

శ్రీ రామమూర్తిగారు జవాబిచ్చుచు యుద్ధావసరాలలో గణ్యమైన మైకావిషయంలో ఉత్పత్తి, సరఫరాలు మున్నగు సందర్భాలలోగల చిక్కులనుదీర్చుటకు ప్రభుత్వం తప్పక కృషి చేయగలదనియు, మైకా యజమానులుగూడా సహకార మొనర్పవలెనని మొదలగు విషయములను వాక్రుచ్చిరి.

రెడ్డిగారి మెప్పుల వందన సమర్పణములతోను, నారాయణయ్యరు దయచేసిన తేనీటి ఉపాహారాలతోను స్పెన్సరువారి ఫొటోలు ఉపహారాలతోను నాటి కార్యక్రమం సమాప్తమైనది. —స్వ. వి.

గాంధీజీని అహమ్మదునగర్ కేనా!

గాంధీజీని ఆగాఖాన్ భవనమునుండి మరొక చోటుకు (అహమ్మదునగర్ కేనా?) మార్చు విషయమై ప్రభుత్వం ఆలోచించుచుండి అని కేంద్రశాసనసభలో కె. యస్. గుప్తాగారి ప్రశ్నకు సమాధానంగా మాక్స్వెల్ చెప్పారు.

కాకర్ల కామాక్షియ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, అర్ధవాతం, దద్దు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. గా॥ కాకర్ల కామాక్షియ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల వెల రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.

183 కొండ్లవారివీధి, నెల్లూరు.

సదవకాశము!!

ఒకేసారి మా పోకబట్టను రు 250 లకు గాని అంతకుపైనగాని కొనేవారికి నూటికి 0-0-0 కమీషను. రవాణాఖర్చులు యిస్తాం.

ఇంకొక విషయం:

నర్సాపురువారిచే నిర్ణయించబడిన ధరలకే అన్నిరకములైన బట్టలు విక్రయిస్తున్నాం.

మదరాసు చేనేత పారిశ్రామిక సహకార సంఘ

బ్రాంచి: ట్రంకు రోడ్డు,

నెల్లూరు.

నెల్లూరు వినాయకలో

5 - వ వారం

ఆనందదాయకముగా



నటబృందం:

సూర్యకుమారి .... భానుమతి

శాంతకుమారి .... అద్దంకి

అందరు ఆరితేరిన ఆటోముళ్ళు.

●

విడుదలయిన కేంద్రాలు:—

విజయనగరంలో 10-వ వారం

పెడన — వేటపాళెం — గదగ్.

త్వరలో: తెనాలి, రాజమండ్రి.

రేట్లు: 1—2—0, 0—9—0, 0—6—0, 0—4—6, 0—3—0.

☞ సోమవారం ఆట లేదండో!

Distributors:-

FAMOUS FILMS CIRCUIT,

Head Office: NELLORE.

Branches: Bezwada, Bangalore, Gadag.

ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాల

తెనాలి — గుంటూరుజిల్లా.

మా కళాశాల అడ్మిషనుకు దరఖాస్తులు పంపదలంచువారు ఏప్రియల్ 15-వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపుకొనండి. ప్రతి గ్రామానికి ఆయుర్వేద పశువైద్య మత్యవసరమని గ్రహించండి. ఒక్క సంవత్సరమే ట్రైనింగు.

ఇట్లు

డాక్టర్: వేజళ్ల శ్రీరాములు, ప్రిన్సిపాల్.

Printer, Publisher & Editor N. V. RAMA NAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore (S. I.)